క్లుప్తంగా

డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మెలోకి

పెద్దవూర : సమ్మె నోటీసులో పెట్టిన డిమాండ్లను నెరవేర్చకపోతే ఈనెల 21 తర్వాత ఏ రోజైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని గ్రామ పంచాయతీ జేఏసీ మండల అధ్యక్షుడు ఊరె ప్రభాకర్ అన్నారు. గురువారం ఎంపీడీఓ విజయకుమారికి సమ్మె నోటీసు అందించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, శంకర్, యాదమ్మ, పాపమ్మ, కేశవులు, అంజిరెడ్డి, హనుమంతు, ప్రభాకర్, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడిగా జానపాటి రవి

మిర్యాలగూడ అర్బన్ : కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా జానపాటి రవి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ ఓబీసీ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి పాటుపడతానని, తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన సీఎల్పీ మాజీ నాయకులు కుందూరు జానారెడ్డి, పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, డీసీసీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీని వెంటనే చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రాజవరం యూనియన్ బ్యాంక్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, నాయకులు బుర్రి సైదయ్య, లక్ష్మయ్య, చాంద్ పాషా, బ్రహ్మయ్య, అంజయ్య, రవీందర్, రాజా నాయక్, లింగయ్య పాల్గొన్నారు.

గ్రామస్తులు కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలి

త్రిపురారం : గ్రామస్తులు కలికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. గురువారం మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామంలో గ్రామ ఎంపీటీసీ నిధుల కింద రూ.4లక్షలతో నిర్మిస్తున్న మత్స్య భవన ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద దేవుల పల్లి సర్పంచ్ టాకూర్ బాలరాణి బాయి, ఎంపీటీసీ అంబటి రాము, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, షేక్ రసూల్, సైదులు, సూరయ్య, వెంకన్న, లక్ష్మయ్య, వేణు, పాల్గొన్నారు.

శ్మశానవాటికను పరిరక్షించాలని వినతి

వేములపల్లి : అక్రమార్కుల చెర నుంచి శ్మశాన వాటికను రక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తాకు శెట్టిపాలెం గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 11లో రెండెకరాల భూమిని గతంలో బీసీ శ్మశానవాటికకు కేటాయించగా ప్రహరీని సైతం నిర్మించినట్లు తెలిపారు. కొందరు అక్రమార్కులు ప్రహరీని కూల్చి శ్మశాన వాటికను ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలో ఎవరైనా మృతిచెందితే రహదారుల వెంట దహన సంస్కారాలు చేయాల్సి వస్తుందని వాపోయారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ నాయకులు పెదమాం భరత్, మాతంగి ప్రభాకర్, నరేష్, మహేష్, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రతాప్ నగర్‌లో ఉన్న బుడగ జంగాల కాలనీలో నూతన ప్రాథమిక పాఠశాల ఏర్పాటు కు స్థలాన్ని జిల్లా సెక్టోరల్ ఆఫీసర్స్ రామచంద్రయ్య, వీరయ్య, ఎంఈఓ బాలునాయక్ గురువారం పరిశీలించారు. నూతన పాఠశాల ఏర్పాటు విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల వివరాలను సేకరించారు. నుంచి సేకరించిన వివరాలతో పాటు ప్రతిపాదనలు జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రుడు నాయక్, ఉపాధ్యాయులు లోక్యానాధ్, ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చందంపేట : చందంపేట మండలంలోని పాత తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెంది 70 మంది చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మాజీ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలునాయక్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ బుచ్చి లచ్చిరాంనాయక్, మాధవరెడ్డి ఉన్నారు.

ఊరూరా పల్లె ప్రగతి ఉత్సవాలు

- పంచాయతీల ఎదుట జాతీయ జెండా ఆవిష్కరణ
- పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలో పాటు మండలంలోని గ్రామాల్లో గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రాజు, ఆర్ఐ యాదయ్య, ఏపీఎం విజయలక్ష్మి, ఏఓ రామలింగేశ్వరరావు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గుర్రంపోడు మండలకేంద్రంలో గురువారం జెండావిష్కరణ చేసి గ్రామ పంచాయితీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ నాగరాజు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని, ఆశావర్కర్లను సన్మానించారు. ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాలి సరితా రవికుమార్, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఊరూరా పండుగలా పల్లె ప్రగతి వేడుకలు

మాడుగులపల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లె ప్రగతి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచాయతీ కార్యాలయాల ఎదుట స్థానిక సర్పంచ్‌లు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి, మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించారు. పంచాయతీ భవనాలు, డంపింగ్ యార్డులు, శ్మశానవాటికలు, క్రీడా ప్రాంగణాల ఎదుట ముగ్గులు వేసి పంచాయతీ ట్రాక్టర్లను తోరణాలతో అలంకరించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని గ్రామస్తులకు వివరించారు. కుక్కడం, ఇందుగుల గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీఓ రవికుమార్ పాల్గొని ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రకృతి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ అమీర్ అలీ, మండల సర్పంచ్ ఫోరం మర్రెడ్డి, కుర్ర సుజాత, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తెలంగాణ పల్లెప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుసిరెడ్డి విజయకుమారి, సర్పంచ్‌లు కూసిరెడ్డి మల్లారెడ్డి, నడ్డి లింగయ్య, స్పెషల్ ఆఫీసర్ కొల్లు బాలకృష్ణ పాల్గొన్నారు.

15డివికె501 కొండమల్లేపల్లిలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న పాలకవర్గం

కొండమల్లేపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామపంచాయతీ అధికారులు, పాలకవర్గం సభ్యులు కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్ నర్సయ్యకు సన్మానం

వేములపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఆమనగల్లు గ్రామంలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవంలో ఉత్తమ గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్‌గా ఎంపికైన ఎల్లపల్ల నర్సయ్యను ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ, సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ, ఎంపీటీసీ మేక లలిత, అధికారులు పాల్గొన్నారు.


వేములపల్లి : గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా


మాడుగులపల్లి : ఉత్సవాల్లో పాల్గొన్న పంచాయతీ కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లు


పెద్దవూర : పెద్దగూడెంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీఓ విజయకుమారి


వేములపల్లి : బిల్ కలెక్టర్ నర్సయ్యను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు


గుర్రంపోడులో పల్లె ప్రగతి ర్యాలీ

తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి : తెలంగాణలో పల్లెలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన తెలంగాణ పల్లెలకు రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సీఎం కేసీఆర్ జనాభాకనుగుణంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం గ్రామాలు సకల సౌకర్యాలతో వెలిగి పోతున్నాయన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని 50 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు సమావేశంలో ఎంపీడీఓ గిరిబాబు ప్రగతి నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ గోపీరాం, ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్, వైస్ ఎంపీపీ పుల్లమ్మ, సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీ వెంకటయ్య, పీఏసీఎస్ చెర్మన్‌లు నాగార్జున్‌రెడ్డి, శ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ జహంగీర్, మండల వైద్యాధికారి ఎస్.శైలి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పల్లెల ప్రగతితోనే రాష్ట్రాభివృద్ధి


నిడమనూరు : ఊట్కూర్‌లో, పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నిడమనూరు : పల్లెల ప్రగతే రాష్ట్రభివృద్ధి అని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని ఊట్కూర్‌లో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ అన్ని విధాలుగా పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని, గ్రామాలను అభివృద్ధి చేయడం ద్వారా కేసీఆర్ ఆయన మాట్లాలను నిజం చేస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ విజయ్‌ను, సఫాయి కార్మికులను సన్మానించి వారికి వారికి ప్రశంసా పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన ఇస్రం విజయకు రూ.22వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. గ్రామ సంర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, ఎంపీటీసీ బత్తిని రాధ, రైతు బందు సమితి అధ్యక్షుడు మేరెడ్డి సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కేశబోయిన జానయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి అహల్య, శ్రీనివాస్, నర్సింహచారి, వెంకటేశం, సురేష్, నారాయణ, రామయ్య మహిళలు పాల్గొన్నారు.

జానారెడ్డి చేసిన అభివృద్ధిపై ప్రజలు ప్రశ్నించాలి

- ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్

త్రిపురారం : కాబోయే ముఖ్యమంత్రి నంటూ వస్తున్న జానారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటని ప్రజలు ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురవారం మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాదే ముఖ్యం అనుకున్న నాయకులకు 35ఏళ్ల తర్వాత ప్రజలు గుర్తుకువచ్చి ఇప్పుడు రోడ్ల మీద తిరుగుతన్నారని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో మరో ఆరు నెలల్లో వచ్చే ఎన్నికల కోసమే ప్రతిపక్షాల దశాబ్ది ఉత్సవాలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి కనబడడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. 2014 కంటే ముందు ఉన్న తెలంగాణ ఇప్పుడు ఉన్న తెలంగాణను ప్రజలు గమనించాలన్నారు. ఒక్క త్రిపురారం మండల కేంద్రంలోనే రూ.కోటితో సీసీ రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టామంటే సాగర్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉందో తెలుసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే భగత్ మున్సిపాలిటీ సిబ్బందిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఇరిగి పెద్దులు, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, కామర్ల జానయ్య, బైరం కృష్ణ, బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు మాధా ధనలక్ష్మి, రామ చంద్రయ్య, జంగిలి శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, కొల్లి రాము పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


త్రిపురారంలో మాట్లాడుతున్న సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్

పట్టణాభివృద్ధే ప్రధాన లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో రాజకీయాలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధే చేయడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో సుందరయ్య పార్కులో మున్సిపల్ సాధారణ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పలు వార్డుల్లో నీటి సమస్య అధికంగా ఉందని, వెంటనే మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు. అదే విధంగా వార్డుల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని మరి కొంత మంది కౌన్సిలర్లు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ అన్ని వార్డుల్లో డ్రెయినేజీ, రోడ్లు తదితర వాటికి నిధులు 15వ ఆర్థిక సంఘం కింద ప్రతి వార్డుకు రూ.5లక్షల చొప్పున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈనెల 16న దశాబ్ది ఉత్సాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమాన్ని ఏఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన 24వ వార్డు కౌన్సిలర్ కుందూరు నాగలక్ష్మి మృతిపై కౌన్సిల్ సమావేశం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్, సలీం, తిరునగరు నాగలక్ష్మిభార్గవ్, కమిలి, సక్కుబాయమ్మ, శాగం జయలక్ష్మి, సాధినేని శ్రవంతి శ్రీనివాస్‌రావు, దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, యాదగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి, జానీ, గంధం రామకృష్ణ, కొమ్ము శ్రీనివాస్, టీఎంసీ పాతేపాక బక్కయ్య, హాసీంబాబాలతో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ భార్గవ్

దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేత

పెద్దవూర : మండలంలోని గేమ్యానాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్‌రాంతండాకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన దివ్యాంగుడు సఫావత్ బాలాజీనాయక్‌కు గురువారం ఏ.కే. ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ తన సొంత ఖర్చులతో వీల్‌చైర్‌ను గురువారం అందజేశారు. పుట్టుకతోనే కదలలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడు బాలాజీనాయక్ పరిస్థితిని తెలుసుకుని 'ఆత్మీయ పలకరింపు-మనలో మనం మనకై మనం' కార్యక్రమంలో భాగంగా వీల్ చైర్‌ను అందించినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సపావత్ నరేష్, బీఆర్ఎస్ నాయకులు రమావత్ నరేష్‌నాయక్, మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మరగోటి రమేష్, సక్రు, లక్ష్మణ్, తిరుమల్, వెంకట్, మోతీలాల్, రాందాస్, బాలు, కోటి, అనిల్, శేఖర్, మోహనచారి తదితరులు పాల్గొన్నారు.


వీల్‌చైర్ అందజేస్తున్న అనిల్‌కుమార్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా


బీకే పహాడ్‌లో బాధితురాలకి ఆర్థిక సాయం, సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్

నిడమనూరు : ప్రకృతి వైపరీత్యాలు, ఇతర సంఘటనల్లో దెబ్బతిన్న బాధితులకు అండగా ఉంటానని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఇటీవల వచ్చిన గాలి వానకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారి ఇళ్లు, పాకలు ఇతరత్రా దెబ్బతిన్న 31మందికి ఒక్కొక్కరి రూ.5వేల చొప్పున నగదు, నిత్యావసర వస్తువులను గురువారం ఆయన అందజేశారు. మండలంలోని మారుతీవారిగూడెం, తుమ్మడం, ముకుందపాఉరం, బొక్కమంతులపాడ్, ఇండ్ల కోటయ్యగూడెం గ్రామాలకు చెందిన 31 మందికి, ఇంటింటికి వెళ్లి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం వీరయ్య, అకంతి వెంకటరమణ, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణ, సర్పంచ్ పిల్లి రమేష్, ఉప సర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, ప్రసాద్, వినయ్‌రెడ్డి, సుజయ్, పరమేష్, నాగార్జునరెడ్డి, వెంకన్న, ధన్‌పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తండాలను జీపీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే


పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్

త్రిపురారం : 600మంది జనాభా కలిగి ఉన్న చిన్న గ్రామాలు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని గిరిజన సహకార అభివృద్ధి సంస్థ(ట్రైకార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రాజేంద్రనగర్, అల్వాల పాడ్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీల భవన నిర్మాణానికి స్థానిక మండల బీఆర్ఎస్ నాయకులతో భూమి పూజలు చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్‌లు చెవుల రామయ్య, గుండ్లపల్లి సునిత, వెంకట్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు మాధా ధనలక్ష్మీ, పావనగుండ్ల వెంకటాచారి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయాలను కాపాడుకోవాలి

త్రిపురారం : తండాలలో ఆనవాయితీగా వస్తున్న గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గిరిజన సహకార అభివృద్ధి సంస్థ(ట్రైకార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. మండలంలోని కాపువారి గూడెంలో శ్రీ మారెపల్లి బ్యాటో బాపు మహంకాళి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన రాంచందర్ నాయక్‌ను గ్రామ సర్పంచ్, ఆలయ పాలకవర్గం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజి మంగ్లా నాయక్, త్రిపురారం పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ, డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు మాధా ధనలక్ష్మీ వెంకటేశ్వర్లు, నాయక్, పాల్గొన్నారు.

ఇంజనీర్లకు సన్మానం

నాగార్జునసాగర్ : ఉత్తమ ఇంజనీర్లుగా ప్రశంసపత్రాలు అందుకున్న నాగార్జునసాగర్ సర్కిల్, డ్యాం డివిజన్ ఇంజనీర్లను గురువారం జీఎన్జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో డ్యాం డివిజన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాగునీటిపారుదల శాఖ దినోత్సవం రోజు కనబర్చిన నాగార్జునసాగర్ సర్కిల్, డ్యాం డివిజన్ ఇంజనీర్‌లైన ఈఈ మలికార్జున్ రావు, గేట్స్ డీఈ పరమేశ్, జేఈ కృష్ణయ్యలకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి ప్రశాంసపత్రాలు అందజేశారు.


ఈఈని సన్మానిస్తున్న టీఎన్జీఓస్

విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 12 ఏళ్ల లోపు బాలురకు 18 ఏళ్ల లోపు బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. గురువారం స్థానిక చాంబర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ కళాశాల, డిప్లొమా, ఐటీఐ, ఒకేషనల్, పారా మెడికల్, ఒకేషనల్,, ఇంటర్మీడియట్ కళాశాల యాజమాన్యాలకు కూడా ఈ సమాచారం తెలియజేశామన్నారు. అలాగే ఈనెల 17న ఉదయం 11గంటల నుంచి 12గంటలకు వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిపో పరిధిలో ఏమైన సమస్యలు ఉంటే తనకు నేరుగా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చనని, సలహాలు, సూచనలు ఉంటే తెలియజేయాలన్నారు.

కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.2లక్షల రుణమాఫీ

పెద్దవూర : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుపేదలు కొత్తగా ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షల , రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఆయన చేపట్టిన గిరిజన చైతన్య యాత్ర గురువారం రెండో రోజుకు చేరుకుంది. జైవీర్‌రెడ్డికి తండాలలో గిరిజనులు అడుగడునా నీరాజనం పలికారు. గురువారం పెద్దవూర మండలంలో పలు గ్రామాల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. కొందరు అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక తమ నాయకులపై అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని, వాటిని మానుకోవాలని హితవు పలికారు. తండాలను జీపీలుగా మార్చారు తప్ప నిధులు ఇచ్చింది మాత్రం శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, నాయకులు రాజారమేష్‌యాదవ్, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, డి.పంతుల, పగడాల నాగరాజు, సైదయ్యబాబు, హన్మంతరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కిలారి మురళీయాదవ్, సతీష్‌గౌడ్, అంజి, దుగ్యాల శంకర్, రవీందర్‌రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.


పాదయాత్ర చేస్తున్న జైవీర్‌రెడ్డి

బీజేపీ పాలనలో ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం

హాలియా: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య విమర్శించారు. గురువారం అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ కూలీలకు రోజువారి కూలి రూ.600లకు, ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జటావత్ రవినాయక్, మండల నాయకులు ఏలే శివ, గ్రామ అధ్యక్షులు మేకల లింగమ్మ, కార్యదర్శి కొలుకులపల్లి మహేందర్, నాయకులు కనకరాజు సైదమ్మ, చిత్రం వెంకటమ్మ, బొడ్డు సునిత, ఐతగోని శ్రీనివాస్, మేకల గోపయ్య, చంద్రయ్య, సుధా, నాగరాజు, ఈదమ్మ ఉన్నారు.


మాట్లాడుతున్న నారి ఐలయ్య

శ్రీశ్రీ రచనలు యువతకు స్ఫూర్తిదాయకం

హాలియా : అభ్యుదయ కవి శ్రీశ్రీ రచనలు నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయూ సంఘం జిల్లా నాయకులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో కవి శ్రీరంగ శ్రీనివాస్ 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవి శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మందా సైదులురావు గౌ తమ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, పీఆర్‌టీయూ మండల మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం


బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి : మండలంలోని పెండ్లిపాకల గ్రామంలో నూతన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, ఎంపీపీ జాన్‌యాదవ్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు.